
ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
ఉమ్మడి ఖమ్మం జిల్లా
సోమవారం 10 ఆగష్టు 2026 పేజిలు : 10



## శాకాంబరీ దేవిగా శ్రీ పెద్దమ్మ తల్లి

○ శాఖంబరేశ్వరుడిగా దర్శనమిస్తున్న శ్రీ కాశీ విశ్వేశ్వరుడు



మిగతా 2 లో..

పాల్వంచ, ఆగస్ట్9 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పాల్వంచ మండ లం కేశవా పురం-జగన్నాధపురం గ్రామా ల మధ్య వెలసియున్న శ్రీ కనక దుర్గమ్మ దేవ స్థానం(పెద్దమ్మ గుడి) నందు ఆషాడ మాస శుద్ధ ఏకాదశి సంద ర్భంగా అమ్మ వారు శ్రీ అలంకరణలు శాకాంబరీ దేవిగా భక్తు లకు దర్శన మిస్తున్నారు.ఉద యం 6 గంటల నుండి వేలాది మంది భక్తులు క్యూ లైన్ లో వరుస క్రమంలో వచ్చి అమ్మ వారిని దర్శించు కున్నారు. భక్తు లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయనైనది. దాతల సౌజన్యంతో ఈ కార్య క్రమం విజయ వంతం అయింది.వచ్చిన భక్తులందరికీ ఉదయం నుండి సాయంత్రం వరకు ఉచిత ప్రసాదవితరణ తాగునీరు తదితర ఏర్పాట్లు చేయనైనది.రాష్టం

# రేషన్ దుకాణాల్లో లెక్కల మాయాజాలం

- డీలర్లపై ఆరోపణలు అధికారులపై అనుమానాలు
- బియ్యం బస్తాలు బయటకు లెక్కలు లోపలకు
- పౌరసరఫరాల శాఖ తనిఖీలు ఎక్కడ
- డీలర్ల చేతిలో పేదల బియ్యం
- అధికారుల నిఘా కాగితాలకే పరిమితమా.



మిగతా 2 లో..

**ఖమ్మం అర్బన్ ఆగస్టు 9 (విజన్ ఆంధ్ర) :** పేదల కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న సన్నబియ్యం పంపిణీ వ్యవహారంలో అక్రమాలకు తావిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో రేషన్ డీలర్ల తీరుపై పౌరసరఫరాల శాఖ పర్యవేక్షణపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రేషన్ దుకాణాలకు చేరుతున్న బియ్యం మొత్తం లబ్ధిదారుల చేతికి చేరుతోందా లేక పంపిణీ లెక్కల ముసుగులో కొంతమేర బియ్యం పక్కదారి పడుతోందా అన్న అనుమానాలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి ఇప్పటికే రేషన్ బియ్యం ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నట్లు ఆరోపణలు వెలువడినా సంబంధిత అధికారులు స్పష్టమైన స్పందన ఇవ్వకపోవడం విమర్శలకు కారణమవుతోంది. ముఖ్యంగా దుకాణాల వద్ద ఉండాల్సిన నిల్వలు రిజిస్టర్లలో నమోదైన వివరాలు ఈ పాస్ ద్వారా నమోదైన పంపిణీ గోదాముల నుంచి వచ్చిన సరఫరా.ఈ నాలుగు అంశాలను ఒకేసారి పరిశీలిస్తే అసలు లెక్కలు బయటపడే అవకాశం ఉంది. అయినప్పటికీ రేషన్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితిని వెల్లడించాల్సిన అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి డీలర్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పౌరసరఫరాల శాఖ అధికారులదే. కానీ ఆరోపణలు వచ్చిన ప్రతిసారీ మౌనం పాటిస్తే

# నేడు నల్లబెల్లికి కేటీఆర్, హరీశ్‌రావు

- పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మకు హాజరు
- సంస్మరణ సభలో పాల్గొననున్న నేతలు



మిగతా 2 లో..

నల్లబెల్లి, ఆగస్ట్ 9(విజన్ ఆంధ్ర): నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ సందర్భంగా నల్లబెల్లిలో నేడు(సోమవారం) నిర్వహిం చ నున్న సంస్మరణ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరుకానున్నారు.ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి

## కారేపల్లిలో ఘనంగా బోనాల వేడుక



మిగతా 2 లో..

**కారేపల్లి,ఆగస్టు 9(విజన్ ఆంధ్ర) :** సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీలోని కారేపల్లి క్రాస్ రోడ ్(రామ లింగాపురం)లో ఆషాఢ మాసం సందర్భంగా ఆదివారం గ్రామస్తులు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు కుటుంబ సమేతంగా కొత్త కుండల్లో బోనాలు తయారు చేసి సంప్రదాయ వస్త్రధారణతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.అదేవిధంగా మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనాల కుండలను ఇంటి వద్ద నుండి తలపై ఎత్తుకుని డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఎర్రమ్మ ఆలయానికి వెళ్లారు.కారేపల్లి క్రాస్ రోడ్డు ప్రాంతంలోని గ్రామ దేవతలైన ముత్యాలమ్మ,ఎర్రమ్మ తదితర అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ పెద్దలు సూరపరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,కొత్త నాగేశ్వరరావు, పుచ్చకాయల శ్రీనివాసరావు, మొగిలిచర్ల మల్లికార్జున్,అనంతారపు వెంకటాచారి,ఏపూరి లక్ష్మీనారాయణ, పగడాల నాగేశ్వరరావు,వెగ్గలం పుల్లాచారి,సూరపరెడ్డి ఇంద్రారెడ్డి, పురం గోవర్ధన్,రాకేష్,కంసాని నాగరాజు, ఉపేందర్, మల్లెంపాటి శ్రీనివాసరావు,

# హామీలను గాలికి వదిలేసిన కాంగ్రెస్

- మోడీకి షాక్ ఇచ్చిన జంతర్ మంతర్ పోరాటం
- మార్పు కోసమే జనచైతన్య యాత్రలు
- సిపిఐ నేత భాగం



మిగతా 2 లో..

**మధిర,ఆగస్టు9(విజన్ఆంధ్ర)** ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ గాలికి వదిలేసిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. ఉచిత బస్సు హామీ తప్ప ఏ హామీని సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. సిపిఐ జనచైతన్య యాత్రలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని మల్లవరం, మధిర మరియు మడుపల్లి గ్రామాలలో యాత్ర నిర్వహించారు. పలుచోట్ల అరుణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సభలలో హేమంతరావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్కటి సంపూర్ణంగా అమలు కాలేదని, రుణమాఫీ అసంపూర్తిగానే జరిగిందన్నారు. పంటల బీమా, రైతు బీమా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు నెలకు రూ. 2500, తులం బంగారం సహా పలు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలు పడుతుండటంతో రసాయనిక ఎరువుల కొరత ఏర్పడిందని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని హేమంతరావు సూచించారు. ప్రజలు ప్రభుత్వ పాలనను గమనిస్తున్నారని ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పాలన సాగాలన్నారు. జంతర్ మంతర్ లో యువత సాగించిన పోరాటం మోడీకి షాక్ ఇవ్వడమే కాక భవిష్యత్తు పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు. తాము ఏం చేసినా చెల్లుబాటు అవుతుందిలే అన్న నిరంకుశ ధోరణిలో వ్యవహరిస్తున్న మోడీ ఇప్పటికైనా యువతను వేధించడం మానుకోవాలన్నారు. ఎన్నో ఆశలతో

# రేషన్ దుకాణాల్లో లెక్కల మాయాజాలం

(మొదటి పేజీ తరువాయి..)

అక్రమాలకు అడ్డుకట్ట ఎలా పడుతుందన్నది ప్రశ్నార్థకంగా మారింది. రేషన్ బియ్యం తరలింపునకు మోటార్‌సైకిళ్లు ఆటోలు ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్న నేపథ్యంలో బియ్యం దుకాణం నుంచి బయటకు వెళ్లే ప్రతి కదలికపై పర్యవేక్షణ ఉండాల్సిన అవసరం ఉంది లబ్ధిదారులు తీసుకున్నట్లు రికార్డుల్లో నమోదైన బియ్యం వాస్తవంగా వారికి చేరిందా కొంతమంది డీలర్లు సర్వర్ సమస్యలు సాంకేతిక ఇబ్బందులను సాకుగా చూపుతున్నారా అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణల్లో వాస్తవమెంత.అనే అంశాలను అధికారులు తేల్చాల్సి ఉంది. మూడు నెలల సరఫరా ఒకేసారి అందిన దుకాణాల్లో అయితే మరింత లోతైన తనిఖీలు అవసరమని పట్టణవాసులు అంటున్నారు. భారీగా చేరిన నిల్వల నుంచి ఎంత పంపిణీ జరిగింది ఎంత మిగిలింది ప్రస్తుతం దుకాణంలో ఎంత ఉంది అనే లెక్కలను బహిరంగంగా పరిశీలించాల్సిన పరిస్థితి ఏర్పడింది. డీలర్ల వద్ద ఉన్న రికార్డులను మాత్రమే నమ్మకుండా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను సంప్రదించి వాస్తవ పంపిణీని నిర్ధారించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ బియ్యం విషయంలో ఆరోపణలు వస్తున్నా అధికారులు పట్టించుకోకపోతే పర్యవేక్షణ వ్యవస్థ ఉనికి ఏమిటనే ప్రశ్నలు తప్పవు. డీలర్లపై వచ్చిన ఆరోపణలు నిజమైతే బాధ్యులపై శాఖాపరమైన చర్యలతోపాటు నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. ఆరోపణలు నిరాధారమైతే అధికారులే తనిఖీలు నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలి. కానీ విచారణ లేకుండా మౌనం కొనసాగించడం మాత్రం సమస్యకు పరిష్కారం కాదని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. పేదలకు చేరాల్సిన ఒక్క బియ్యం గింజ కూడా పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లతోపాటు వారిని పర్యవేక్షించే అధికారులపైనా ఉందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత రేషన్ దుకాణాల స్టాక్‌ను స్వయంగా పరిశీలించి రికార్డులు వాస్తవ నిల్వలు పంపిణీ వివరాలను సరిపోల్చి నిజానిజాలను బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే డీలర్లపై వస్తున్న ఆరోపణలతోపాటు వారిని నియంత్రించాల్సిన అధికారుల పనితీరుపైనా అనుమానాలు మరింత బలపడే అవకాశం ఉందని పట్టణవాసులు హెచ్చరిస్తున్నారు.

# హామీలను గాలికి వదిలేసిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి..)

నీట్ పరీక్షలు రాసిన లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో మోడీ సర్కార్ చెలగాటమాడుతుందని హేమలతారావు ఆరోపించారు. మోడీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని కేవలం మతం పేరుతో ప్రజలను విభజించి లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఉన్మాదం తలకెక్కి ఉద్యోగ కార్మిక వర్గాలలోను మత వివక్షతో ఇబ్బందులు పెడుతున్నారని హేమంతరావు తెలిపారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షల జమ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం సహా ఏ ఒక్క హామీ అమలు చేయకపోగా ప్రజలపై భారాలు మోపుతూ ప్రజలను బతకలేని స్థితికి నెట్టివేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజలు చైతన్యవంతులై మార్పు దిశగా ఆలోచన చేయాలని లేని పక్షంలో దేశ భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుందన్నారు. మార్పు అత్యంత వేగంగా జరగాలని సిపిఐ కోరుతుందని ఆ దిశగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని హేమంతరావు తెలిపారు. మల్లవరం, మడిపల్లి గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. అమరులు ఊట్ల సాంబయ్య, మందడపు నాగేశ్వరరావు, మచ్చా హనుమంతరావు స్మారక స్థూపాల వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రరాబాబు, ఏపూరి లతాదేవి, సిద్ధినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, బెజవాడ రవి, సిహెచ్ సీతామహాలక్ష్మి, మిడికంటి వెంకటరెడ్డి, ఏనుగు గాంధీ, ఎం ఏ రహీం, యంగల ఆనందరావు, ప్రజా సంఘాల బాధ్యులు బత్తినేని నీరజ, ఇటికాల రామకృష్ణ, మడుపల్లి లక్ష్మణ్ పగిళ్ల వీరభద్రం, తాటి నిర్మల, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారం దేవాలయంకు వెళ్లే దారి మళ్లింపు



ఏన్కూరు, ఆగష్టు 9(విజన్ ఆంధ్ర): ఆదివారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయంకు వెళ్లే దారిలో వరద నీటి ప్రవాహంతో రహదారి దెబ్బతింది. దీంతో వాహనాలకు రాకపోకలను ఏన్కూరు పోలీసులు నిలిపివేశారు. నాచారం వెళ్లే దారిలో రేపల్లెవాడ గ్రామ సమీపంలోని బ్రిడ్జి వద్ద రహదారి కొంతమేర వరద నీటి ఉద్ధృతికి కొట్టుకుపోవడంతో రహదారిపై పెద్ద గండ్లు ఏర్పడి, ప్రస్తుతం వరద నీరు ప్రవహిస్తోంది. ఈ పరిస్థితుల్లో వాహనాలు ఈ రహదారి మీదుగా వెళ్లే పరిస్థితి లేదు. దెబ్బతిన్న రోడ్డును సోమవారం ఏన్కూరు ఎస్ఐ నారబోయిన సంధ్య తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. వాహనదారులు, భక్తులు ప్రమాదకరంగా రహదారిని దాటేందుకు ప్రయత్నించవద్దని ఎస్సై సూచించారు. నాచారం దేవాలయంకు వెళ్లే భక్తులు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించుకోవాలని, రహదారి పూర్తిగా పునరుద్ధరించి రాకపోకలకు సురక్షితమని ప్రకటించే వరకు ఈ రహదారిలో ప్రయాణించవద్దని పోలీసులు కోరారు.



# శాకాంబరీ దేవిగా శ్రీ పెద్దమ్మ తల్లి

## - శాఖంబరేశ్వరుడిగా దర్శన మిస్తున్న శ్రీ కాశీ విశ్వేశ్వరుడు

(మొదటి పేజీ తరువాయి..)

సస్యశ్యామలంగా ఉండాలని వర్షాలు బాగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని భక్తులు వేడుకుంటూ భక్తులు పలు విధము లైన కూర గాయలు ఉన్నారు. అనంతరం అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.అమ్మ వారి అలంకరణ కు పలు విధము లైన కూరగాయలు మరియు ఉచిత ప్రసాద వితరణ కు సంకా రామారావు మరియు సురేష్ దాతలుగా వివరించారు. ఈ కార్య క్రమంలో దేవస్థాన కార్యనిర్వాహన అధి కారి ఏ. విజయ్ కుమార్ మాజీ చైర్మన్ బాలే బాలి నేని నాగేశ్వ రరావు మరియు మాజీ ధర్మ కర్తలు గ్రామ పెద్దలు సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో ఘనంగా బోనాల వేడుక

(మొదటి పేజీ తరువాయి..)

బట్టు మోహన్,బట్టు శ్రీను స్థానిక ప్రజలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# నేడు నల్లబెల్లికి కేటీఆర్, హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి..)

కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన చిత్రపటానికి నివాళు లర్పించనున్నారు.

ఉద్యమం నుంచి ప్రజా జీవితంలోకి..

తెలంగాణ ఉద్యమ సమయంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి చురుగ్గా పాల్గొని ఉద్యమ లక్ష్యాల సాధన కోసం కృషి చేశారు. ఉద్యమ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, నర్సంపేట ప్రాంతంలో పార్టీని బలోపేతం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. అనంతరం ప్రజా జీవితంలోకి ప్రవేశించి నర్సంపేట ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారు.

ప్రజా సమస్యలపై స్పందిస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేసిన పెద్ది సుదర్శన్‌రెడ్డి.. పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన ఆకస్మిక మరణం బీఆర్ఎస్ శ్రేణులతో పాటు నర్సంపేట ప్రాంత ప్రజలను తీవ్ర విషాదానికి గురిచేసింది. దశదినకర్మ సందర్భంగా నిర్వహించే సంస్మరణ సభలో కేటీఆర్, హరీశ్‌రావు పాల్గొని పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రజా జీవితం, తెలంగాణ ఉద్యమంలో ఆయన అందించిన సేవలను స్మరించుకోనున్నారు.కేటీఆర్, హరీశ్‌రావు రాక నేపథ్యంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ది అభిమానులు పెద్ద సంఖ్యలో నల్లబెల్లికి తరలిరానున్నారు. సంస్మరణ సభకు సంబంధించి స్థానిక నాయకులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు.

# మీ చుక్క రక్తం - ఒకరికి పునర్జన్మ

## - చంద్రుగొండలో ఘనంగా రక్తదాన శిబిరం



**చంద్రుగొండ, ఆగష్టు 9 (విజన్ ఆంధ్ర) :** రక్తదానం ప్రాణదానమే అని చాటుతూ చంద్రుగొండ డైరీస్ ఇన్‌స్టాగ్రామ్ పేజ్ నిర్వాహకుడు గుర్రం తేజ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీపీస్ స్కూల్‌లో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు.ఈ శిబిరానికి యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్ ఎస్ యు ఐ చంద్రుగొండ మండల అధ్యక్షులు ఎస్ కే వసీం పాషా హాజరై రక్తదాతలను అభినందించారు.రక్తదానం–ప్రాణదానం. మీరు ఇచ్చే ప్రతి చుక్క రక్తం మరొకరికి జీవితాన్ని ఇస్తుంది" అని వసీం పాషా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గుర్రం తేజ మరియు సహకరించిన వైద్య బృందానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# కన్నులపండువగా మెదర్‌బస్తీ బోనాల జాతర

## - డప్పుల మోత పోతురాజుల విన్యాసాలు.. శివశక్తుల పూనకాలు
## - అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించిన భక్తులు



**కొత్తగూడెం బ్యూరో ఆగస్టు 09(విజన్ ఆంధ్ర)** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం పరిధిలోని మెదర్‌బస్తీ ప్రాంతంలో ఆదివారం బోనాల జాతర మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. శేషు స్వామి, బట్టు దుర్గల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా కొనసాగాయి.మెదర్‌బస్తీ నుంచి ప్రారంభమైన బోనాల శోభాయాత్ర పెద్దబజారు, సూపర్‌బజారు మీదుగా రైతుబజార్‌లోని శ్రీ పోచమ్మ దేవాలయం వరకు ఉత్సాహంగా సాగింది. డప్పుల వాయిద్యాల నడుమ భక్తులు బోనాలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. పోతురాజుల విన్యాసాలు, శివశక్తుల పూనకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీంతో బోనాల ఊరేగింపు ఆద్యంతం కోలాహలంగా సాగింది.మహిళలు సంప్రదాయబద్ధంగా తలపై బోనాలు మోసుకుంటూ శ్రీ పోచమ్మ దేవాలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ బానోత్ కళావతి, వట్టం విజయ, కంగళ రామలక్ష్మి తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బోనాల నిర్వహణ పెద్దలు శేషు స్వామి, దుర్గ మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. భక్తిశ్రద్ధలతో ఇంతటి ఘనమైన జాతర నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు.అమ్మవారి దర్శనం అనంతరం జాతరకు తరలివచ్చిన భక్తులు, స్థానికుల కోసం నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్తీ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.బోనాల జాతర విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన బస్తీ ప్రజలు, మహిళలు, యువకులు, భక్తులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు..

# నిర్మల్ హృదయ్ విద్యా సంస్థల అధినేత సాంబశివ రెడ్డికి నివాళులర్పించిన లింగాల రవికుమార్



ఖమ్మం అర్బన్ ఆగష్టు 09 (విజన్ ఆంధ్ర) నిర్మల హృదయ స్కూల్ అధినేత వంగా సాంబశివరెడ్డి గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం పట్ల బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఖమ్మంలో భౌతిక కాయానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సాంబశివరెడ్డి ఉత్తమ ఉపాధ్యాయుడిగా నిర్మల హృదయ స్కూలు కరస్పాండెంట్ గా వేలాదిమంది విద్యార్థులకు విద్యా బోధన చేసి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దారని విద్యారంగంలో వారి సేవలు మరువలేనివని లింగాల అన్నారు కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు పలువురు బంధుమిత్రులు వివిధ రంగాల ప్రముఖులు సాంబశివ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించారు.

# ఘనంగా స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కట్టమైసమ్మ సంబరాలు







**మధిర,ఆగస్టు9 (విజన్ఆంధ్ర)** ఆదివారం మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కట్టమైసమ్మ అమ్మవారి సంబరాలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మేకపోతులను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు అమ్మవారికి సారె సమర్పించారు. మహిళలకు గోరింటాకు పెట్టి, పిల్లలతో ఉత్సాహంగా నృత్యాలు చేయించారు. నృత్యాలు చేసినపిల్లలకుబహుమతులు అందజేశారు.అనంతరం సభ్యులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ కట్ట మైసమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.అమ్మవారికి వండిన వంటకాలను ముందుగా నైవేద్యంగా సమర్పించి,అనంతరం భక్తులకు ప్రసాదంగా అందజేశారు. ప్రతి ఒక్కరూ స్విమ్మింగ్‌లో పాల్గొనాలని,ముఖ్యంగా మహిళలు కూడా స్విమ్మింగ్‌కు వస్తే ఆరోగ్యంగా,ఉత్సాహంగా ఉండవచ్చని స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు సూచించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

## - అనారోగ్యంతో మృతిచెందిన ఎలక్ట్రీషియన్ సుధీర్ కుటుంబానికి చేయూత



**కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 9 (విజన్ ఆంధ్ర)** ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన రామవరం ప్రాంతంలోని 7వ నంబర్ బజార్‌కు చెందిన ఎలక్ట్రీషియన్ శనిగరపు సుధీర్ కుటుంబానికి లయన్స్ క్లబ్ సభ్యులు అండగా నిలిచారు. ఆదివారం సుధీర్ దశదిన కర్మ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆయన కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేశారు.సుధీర్ అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ మృతిచెందగా.. వైద్య ఖర్చుల కోసం కుటుంబం సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ పరిస్థితుల్లో కుటుంబానికి తమ వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బియ్యం, వంటనూనె, పప్పులు తదితర నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సేవా కార్యక్రమానికి ప్రోగ్రామ్ చైర్‌పర్సన్‌లుగా లయన్ పగడాల నగేష్, లయన్ బిట్టి గోవర్ధన్ వ్యవహరించారు. లయన్స్ క్లబ్ సభ్యుల చేతుల మీదుగా సరుకులను సుధీర్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ దోతి బాబురావు, కార్యదర్శి లయన్ పగడాల నగేష్, కోశాధికారి లయన్ బిట్టి గోవర్ధన్, జీఎంటీ లయన్ పితాని సత్యనారాయణ, ఎంజేఎఫ్ లయన్ రాయల శాంతయ్య, పాస్ట్ జెడ్‌సీ లయన్ పల్లెపు వెంకన్నతో పాటు శనిగరపు సుధీర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహాయం అందించడం, సేవా కార్యక్రమాలను కొనసాగించడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సుధీర్ కుటుంబానికి భవిష్యత్తులోనూ అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# మాజీ ఎంపీటీసీ వంగూరు లక్ష్మీ రెండో వర్ధంతి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వేంసూర్ ఆగస్టు 9( విజన్ ఆంధ్ర)** వేంసూరు మండల పరిధిలోని చౌడవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ వంగూరు లక్ష్మీ రెండో వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ మల్లెల నరసింహారావు మాజీ సర్పంచ్ గాయం రాంబాబు వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కోట సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరు చిన్న వెంకటేశ్వరరావు కొండపల్లి పుల్లారెడ్డి గ్రామఉప సర్పంచ్ గొర్ల సత్యనారాయణ రెడ్డి జంగా వెంకట నర్సారెడ్డి డొక్కా లక్ష్మయ్య సింగిశాల వెంకటేశు గోపాలకృష్ణ చాట్ల జగన్నాథం మామిళ్ళ అప్పయ్య సింగిశాల వెంకటేష్ ఇడుపులపాటి పెద్ద దుర్గయ్య కొంగల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# వేంసూరు మండలంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం




**వేంసూర్ ఆగస్టు 9 (విజన్ ఆంధ్ర) :** వేంసూరు మండలంలో గిరిజన ఆదివాసి నాయకపోడు సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేంసూరు మండల అధ్యక్షులు రేగుల రమేష్, అధ్యక్షతన జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింతల రాధాకృష్ణ ఉపాధ్యక్షులు రేగుల కార్తీక్, సత్యనారాయణ, నాగేశ్వరరావు, చక్రవర్తి పుచ్చ దివాకర్, పుచ్చ రమేష్, రేగుల రాఘవులు, చింతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రామవరం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

- సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర..
- నేడు రామవరంలో పర్యటన
- వైద్యం, విద్య, ఉపాధి, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కొత్తగూడెం, ఆగస్టు 9 (విజన్ఆంధ్ర)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పరిధిలోని రామవరం ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. రామవరం ప్రాంత ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ యాత్ర సోమవారం రామవరంలో కొనసాగనున్న నేపథ్యంలో స్థానికంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ.. రామవరం ప్రాంతంలో వైద్య, విద్యా సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు యువతకు ఉపాధి కల్పించేలా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి కార్యకలాపాలతో అనుబంధం ఉన్న ప్రాంతంగా రామవరం అభివృద్ధిపై సంస్థ మరింత ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో ప్రత్యేక కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

రామవరంలో సింగరేణి ఆధ్వర్యంలో ప్రత్యేక కాంప్లెక్స్ నిర్మించి, అందులో జాతీయ బ్యాంకు, సింగరేణి సూపర్ బజార్ తదితర ప్రజా అవసరాలకు ఉపయోగపడే సదుపాయాలను ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సదుపాయాలు అందుబాటులోకి వస్తే స్థానిక ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, నిత్యావసర సరుకుల కొనుగోలు తదితర అవసరాలు సులభతరం అవుతాయని తెలిపారు.

భూమి హక్కు పత్రాల సమస్యకు శాశ్వత పరిష్కారం

రామవరం ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న భూముల హక్కు పత్రాల సమస్యను పరిష్కరించాలని నాయకులు కోరారు. అర్హులైన ప్రజలకు భూమి హక్కు పత్రాలు అందించేలా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సమన్వయంతో రామవరం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీపీఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ప్రజా చైతన్య యాత్రను నిర్వహిస్తున్నామని తెలిపారు. రేపు రామవరంలో జరిగే ప్రజా చైతన్య యాత్రలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.కె. ఫహీం, జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, రామవరం బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపికృష్ణ, రామవరం ఆరు డివిజన్ల ఇన్‌చార్జి మండల రాజు, సీపీఐ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బరిగెల భూపేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె. ఖయ్యూం, పట్టణ కార్యవర్గ సభ్యులు గుత్తుల శ్రీనివాస్, ప్రశాంతినగర్ సర్పంచ్ వాడే రాములు, ఉప సర్పంచ్ ఇరిగినేని స్వప్న ప్రియ, వార్డు మెంబర్ గోగు కొండయ్య, సీపీఐ సీనియర్ నాయకులు పాటి మోహన్, ఎస్.కె. పాషా, దాసరి అశోక్, జలీల్, అల్లకొండ గోపి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీం ఆసియా సాధన స్ఫూర్తి ఆదివాసుల దినోత్సవ వేడుకలు

- సంస్కృతి సాంప్రదాయాలతో ఆదివాసి మహిళల ఆట పాటలు.
- ఆదివాసుల సాంప్రదాయ సాంస్కృతిక హక్కులకై పోరాటాన్ని తెలియజేసే విధానమే అంతర్జాతీయ ఆదివాసుల దినోత్సవం
- మండల ఆదివాసుల నాయకులు









**జూలూరుపాడు ఆగస్టు 10 (విజన్ ఆంధ్ర)** జూలూరుపాడు మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాల్లో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివాసీ నాయకులు ప్రజలు, ఘనంగా నిర్వహించారు. ఆదివాసుల సాంప్రదాయాల కు సంస్కృతి హక్కుల కై పోరాటానికి ఐక్యరాజ్య సమితి ఆద్వర్యంలోజరిగిన పోరాటం ఆగస్టు 9 న జరిగింది అందుకే అంతర్జాతీయ ఆదివాసుల దినోత్సవ వేడుకలు జరుపుకుంటారు. గిరిజన ఆదివాసుల గ్రామ ల్లో వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలు సాంప్రదాయ నృత్యాలతో జూలూరుపాడు కొమరం భీమ్ సెంటర్లో అనంతరం సర్పంచ్ కొరసా రమేష్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. అనంతారం, రామచంద్రపురం. నలబండ్లబోడు సూరారం, బచ్చల కోయగూడెం రాచ బండ కోయగూడెం చీపురుగూడెం, నర్సాపురం కాలనీ, శంభుని గూడెం, మొద్దుల గూడెం, ఈ సందర్భంగా గ్రామాల్లో జెండాలు ఆవిష్కరించి, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను కళ్లకు కట్టినట్టుగా కార్యక్రమాలు చేపట్టారు. ఆదివాసీల హక్కులు, తమ సామాజిక వర్గ వర్ణాలకు రాబోయే తరాలకు విద్య, వైద్యం, ఉపాధి, అభివృద్ధి కోసం ఆదివాసులు సమైక్యత కృషి చేయాలని ఆదివాసి కుల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, భాషలను రానున్న తరాల వరకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. అడవి ప్రాంతాలపై ఆధారపడి బ్రతుకుతున్న వీధిలో కొందరు బాగా వెనుకబడి ఉన్నారని వారి పరిరక్షణ గౌరవం కాపాడుకోవడం ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో అనంతరం సర్పంచ్ ఆదివాసి నాయకులు కొర్సా రమేష్, నల్లబండ్ల బోడు సర్పంచ్ గడిగే సింధు, చందన గూడెం సర్పంచ్ తాటి సువార్త , సూరారం సర్పంచ్ చింత జగన్నాథం, ఆదివాసి నాయకులు సోడే శ్రీరామ్,, తెల్ల నరసింహారావు, సంఘం రాజు, పలు గ్రామాల పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీ సంఘాల నాయకులు, యువత, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొని



# కారులో పరారవుతున్న నలుగురు దొంగలకు పట్టుకున్న గ్రామస్తులు





**విజన్ ఆంధ్ర న్యూస్ ఆగస్టు 8 ములకలపల్లి మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :** ఆంధ్రాలో చైన్ స్నాచింగ్ పాల్పడి కారులో పరారవుతున్న నలుగురిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రాలోని కుక్కునూరు మండలం గుండబోరులో ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసి కారులో పరారైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఘటన అనంతరం స్థానికులు అప్రమత్తమై కారులో పరారవుతున్న దుండగుల సమాచారాన్ని చుట్టుపక్కల గ్రామాల వారికి చేరవేశారు. ఈ క్రమంలో ములకలపల్లి మండలం తిమ్మంపేట వద్ద గ్రామస్తులు అనుమానాస్పద కారును గుర్తించారు. వేగంగా వస్తున్న కారును ఆపేందుకు రహదారికి అడ్డంగా ఆటోను నిలిపారు. అయితే కారులో ఉన్న వారు ఆటోను ఢీకొట్టి అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకుని పట్టుకున్నట్లు సమాచారం. కారులో ముగ్గురు యువకులతో పాటు ఓ మహిళ ఉన్నట్లు స్థానికులు తెలిపారు. పట్టుకున్న వారిని స్థానికులు దేహశుద్ధి చేసి ములకలపల్లి పోలీసులకు అప్పగించారు. చైన్ ఎవరిది, ఎంత విలువైనది, దొంగతనానికి పాల్పడింది ఎవరు అనే పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

-ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలి: కల్తీ సత్యనారాయణ



**టేకులపల్లి, ఆగస్టు 09(విజన్ ఆంధ్ర)** టేకులపల్లి మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) జాతీయ కో-కన్వీనర్ కల్తీ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1982 ఆగస్టు 9న జెనీవాలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఆదివాసీల తొలి కార్యవర్గ సమావేశం జరిగిందని తెలిపారు. దీనికి గుర్తుగా 1994లో 147 దేశాల ఆమోదంతో ఆగస్టు 9వ తేదీని ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించినట్లు వివరించారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆదివాసీల హక్కులు, చట్టాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఆదివాసీ మంత్రసానులకు గౌరవం ఇవ్వాలి

ఆస్పత్రులు అందుబాటులో లేని రోజుల నుంచి నేటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో తల్లి, బిడ్డల ప్రాణాలను కాపాడిన ఆదివాసీ మంత్రసానుల సేవలను గుర్తించాలని కల్తీ సత్యనారాయణ పిలుపునిచ్చారు. సంప్రదాయ వైద్యం, మూలికా వైద్యంపై తరతరాలుగా ఉన్న జ్ఞానం ఆదివాసీ సమాజానికి ఎంతో విలువైన సంపద అని అన్నారు. ఆదివాసీ గ్రామాల్లో సేవలందించిన సంప్రదాయ వైద్యులు, మంత్రసానులను గుర్తించి ఘనంగా సన్మానించాలని సూచించారు. వారి అనుభవం, జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కల్తీ వెంకటేశ్వర్లు, తుడుం దెబ్బ మండల కార్యదర్శి ఈసం శివ, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు దుర్గారాపు వీరభద్రం, జోగ యాదగిరి దొర, గోగ్గల బుచ్చయ్య పటేల్, జోగ శ్రీను, గొగ్గల చిన్న రాములు, దుర్గారావు నాగయ్య, మహిళా నాయకులు ఆలెం భూలక్ష్మి, జోగా భవాని, కల్తీ భద్రమ్మ, దుర్గారాపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండల కేంద్రంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం




**గుండాల ఆగస్ట్ 9 విజన్ ఆంధ్ర :** ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండాల మండల కేంద్రంలో అఖిలపక్షాలు, ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసుల హక్కులు, రాజ్యాంగం కల్పించిన రక్షణలు, 1/70, పీసా చట్టాల అమలుపై ఈ సందర్భంగా నాయకులు ప్రధానంగా చర్చించారు.ఆదివాసుల హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి వజ్జా ఎర్రయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గుండాల గ్రామ సర్పంచ్ కోరం సీతారాములు మాట్లాడుతూ ఆదివాసుల కోసం రాజ్యాంగం కల్పించిన చట్టాలు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని అన్నారు. 1/70, పీసా వంటి చట్టాలు ఉన్నప్పటికీ వాటి అమలులో ప్రభుత్వాలు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, ఇందుకోసం ప్రజలందరినీ కలుపుకుని పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ మాట్లాడుతూ ఆదివాసి చట్టాల అమలుకు అన్ని వర్గాలు, సంఘాలు, రాజకీయ పార్టీలు ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. ఆదివాసుల హక్కులు, భూములు, స్వయం పాలనకు సంబంధించిన చట్టాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పూణెం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సుమారు 70 దేశాల్లోని ఆదివాసీ ప్రజలు తమ హక్కుల కోసం పోరాడుతున్నారని తెలిపారు. ఆదివాసుల హక్కులకు సంబంధించిన చట్టాలు పూర్తిస్థాయిలో అమలయ్యేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లింగగూడెం సర్పంచ్ చింత వెంకటేశ్వర్లు, ముత్తాపురం సర్పంచ్ కల్తి రాధ, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు వాగమైన చంద్రయ్య దొర, మండల అధ్యక్షులు పూణెం రమణబాబు, పెండకట్ల మహేందర్, నాగరాజు, తుడుం దెబ్బ మండల అధ్యక్ష కార్యదర్శులు గోవింద, నరసింహారావు, మోకాల మహేందర్, జిల్లా నాయకులు ఈసం సాంబయ్య, కల్తి వసంతరావు, ఊకె రవికుమార్, ఆదివాసి ట్రైబల్ ఫోరం నాయకులు ఈసం కృష్ణ, సీపీఎం మండల నాయకులు ఊకె వెంకటేశ్వర్లు, బీజేపీ మండల అధ్యక్షులు సోలం సతీష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మోకాళ్ల వీరస్వామి, టీజేఎస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి రమేష్, ఆదివాసి ఉద్యోగుల సంఘం నాయకులు పెండకట్ల సత్యం, జోగపోతయ్య, ఆర్ఎం నరేష్, గడ్డం లాలయ్య, యాసరపు వెంకన్న, ఈసం కృష్ణ, కల్తీ లక్ష్మణ్‌తో పాటు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, ఆదివాసి సంఘాల ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాగుదారుల హక్కుల పరిరక్షణకు పోరాటం కొనసాగిస్తాం

## - సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**గుండాల ఆగస్ట్ 9 విజన్ ఆంధ్ర :** సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర నాలుగో రోజు ఆదివారం గుండాల మండలంలో ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ గుండాల మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్కే షాహిద్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ, గుండాల ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన, గిరిజనేతర పోడు సాగుదారులకు వారు సాగు చేస్తున్న భూములపై తక్షణమే హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా భూములను నమ్ముకుని జీవిస్తున్న సాగుదారులపై అటవీ, పోలీసు, రెవెన్యూ శాఖల దాడులు, దౌర్జన్యాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.గ్రామీణ పేదలకు ప్రధాన ఆధారంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను అడ్డుకుంటామని అన్నారు. మారుమూల గ్రామాల్లో ఇప్పటికీ కనీస మౌలిక వసతులు, రహదారి సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తోందని విమర్శించారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా "బద్లావ్ జరూరీ హై" నినాదంతో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ 1న చేపట్టనున్న "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే గుండాల ప్రాంతంలో నూతన భూగర్భ గనుల ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కొమరం భీమ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, సారెడ్డి పుల్లారెడ్డి, రేసు ఎల్లయ్య, మున్నా లక్ష్మీకుమారి, ఉప్పుశెట్టి రాహుల్, వరక అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు

**చంద్రుగొండ, ఆగస్టు 9 (విజన్ ఆంధ్ర) :** ప్రిన్స్ మహేష్ బాబ పుట్టినరోజు వేడుకలను చంద్రుగొండ మండల మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రిన్స్ మహేష్ బాబు పుట్టినరోజు వేడుకల్లో కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఫ్యాన్స్, అభిమానులు హాజరయ్యారు.అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి సూపర్ స్టార్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ఫ్యాన్స్ ఒకరికొకరు కేక్ తినిపించుకుని స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ బాబు సినిమాల్లోని సామాజిక సందేశాలు, కృష్ణ కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ యొక్క కార్యక్రమం అనంతరం అభిమానులు కమిటీ వేసుకున్నారు కృష్ణ మహేష్ యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా బదుగు శంకర్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్‌గా వెనుదూటి కృష్ణంరాజు వైస్ ప్రెసిడెంట్గా రాంబాబు ప్రధాన కార్యదర్శి బదుగు నరేష్ కార్యవర్గ సభ్యులు సతీష్, భాస్కర్ రామారావు రాములు అభిమానులు పాల్గొన్నారు



# కేశవాపురంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**చర్ల, ఆగస్టు 9 (విజన్ ఆంధ్ర):** చర్ల మండలం కేశవాపురంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, సర్పంచ్ కాపుల శారద అధ్యక్షతన నూతనంగా ఏర్పాటు చేసిన కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించి, జెండా ఎగురవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్ స్ఫూర్తితో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన కొమురం భీమ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కాపుల శారదతో పాటు కూనారపు సతీష్, కాపుల నాగరాజు, కోరం నాగేంద్ర, తాటి పాపారావు, హిమగిరి వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, సూరిబాబు, రామారావు, కృష్ణ, సుబ్బారావు, శ్రీను, రాధ, సోడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథపురంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**విజన్ ఆంధ్ర న్యూస్ ఆగస్టు 8 ములకలపల్లి మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జగన్నాథపురంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ జెండాను ఆవిష్కరించి, ఆదివాసీ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథపురం ఆదివాసీ బిడ్డలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు


# గిరిజన చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి



**చర్ల, ఆగస్టు 9 (విజన్ ఆంధ్ర):** చర్ల మండలం విజయ కాలనీలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, సంఘం మండల కార్యదర్శి వరదల వరలక్ష్మి జెండా ఆవిష్కరించారు, అనంతరం బందెల చంటి అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన చట్టాల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నాయని మండిపడ్డారు, సహజ వనరుల దోపిడీ కోసమే నూతన అటవీ చట్టాన్ని తెచ్చారని, అడవి, భూమి, నీటిపై ఆదివాసులకే పూర్తి హక్కు ఉండాలని డిమాండ్ చేశారు, కొమరం భీమ్ స్ఫూర్తితో హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు మచ్చ రామారావు, ఐద్వా మండల కార్యదర్శి పొడుపుగంటి సమ్మక్క, రైతు సంఘం నాయకులు బి. నవీన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల మహిళా కన్వీనర్ ఉడుగుల షారోను తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో కాంగ్రెస్ నిల్.. సీపీఐ ఫుల్ జోష్!

- ➪ పేరుకే మిత్రపక్షాలు.. క్షేత్రస్థాయిలో ఎవరి దారి వారిదేనా?
- ➪ సీపీఐ తీరుపై కాంగ్రెస్ గుర్రు
- ➪ కాంగ్రెస్‌లో నాయకత్వ శూన్యతపై చర్చ
- ➪ మిత్రధర్మం మాటలకే పరిమితమా?
- ➪ కొత్తగూడెం రాజకీయాల్లో వేడెక్కుతున్న విభేదాలు




**కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 9 (విజన్ ఆంధ్ర):** కొత్తగూడెం రాజకీయాల్లో మిత్రపక్షాల మధ్య మంటలు రాజుకుంటున్నాయా? కాంగ్రెస్, సీపీఐ మిత్రపక్షాలుగా కొనసాగుతున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం రాజకీయ సమీకరణాలు రోజురోజుకూ ఆసక్తికరంగా మారుతున్నాయి. సీపీఐ వరుస కార్యక్రమాలతో దూకుడు ప్రదర్శిస్తుండగా.. అధికారంలో ఉన్న కాంగ్రెస్ మాత్రం స్థానికంగా ఆశించిన స్థాయిలో రాజకీయ ప్రభావాన్ని చూపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**సీపీఐ జోష్.. కాంగ్రెస్ సైలెంట్!**

ప్రజా సమస్యలను అస్త్రంగా చేసుకుని సీపీఐ నేతలు ఆందోళనలు, వివిధ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తుండగా.. కాంగ్రెస్ పార్టీ నేతల నుంచి అదే స్థాయిలో స్పందన కనిపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి కొత్తగూడెంలో నాయకత్వ లోటు ఏర్పడిందా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తున్నాయి.

పేరుకే మిత్రపక్షాలు.. కానీ మాటలు మాత్రం కత్తుల్లా దూసుకుపోతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్, సీపీఐ మధ్య ఉన్న రాజకీయ అవగాహనకు స్థానిక పరిణామాలు భిన్నంగా కనిపిస్తున్నాయనే చర్చ సాగుతోంది. సీపీఐ వ్యవహారశైలిపై కాంగ్రెస్ నేతలు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. ఆ పార్టీ ద్వంద్వ వైఖరిని ఖండిస్తున్నట్లు పేర్కొంటున్నారు. అయితే.. మిత్రపక్షమైన సీపీఐపై విమర్శలు చేయడం కంటే ముందుగా కాంగ్రెస్ తన అంతర్గత వ్యవహారాలను చక్కదిద్దుకుని, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి.

**కొత్తగూడెంలో కాంగ్రెస్ నేతల కరువా?.. నాయకత్వ లోపమా?**

కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి గతంలో కనిపించిన రాజకీయ దూకుడు ప్రస్తుతం కనిపించడం లేదనే చర్చ సాగుతోంది. అధికారంలో ఉన్న పార్టీకి స్థానికంగా బలమైన నాయకత్వం ఎక్కడ? కార్యకర్తలను సమన్వయం చేసే నేతలు ఎక్కడ? అనే ప్రశ్నలు పార్టీ శ్రేణుల్లోనే వినిపిస్తున్నాయని సమాచారం. కాంగ్రెస్ పార్టీలో కొంతమంది నాయకులు ఉన్నప్పటికీ.. వారు మంత్రులు వచ్చిన సమయంలో మాత్రమే కనిపిస్తున్నారంటూ కొందరు పార్టీ కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇతర రాజకీయ పక్షాలు కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్న సమయంలో వాటిని తిప్పికొట్టేందుకు స్థానికంగా బలమైన స్వరం వినిపించడం లేదని కొందరు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో ఒకవైపు సీపీఐ తన రాజకీయ ఉనికిని చాటుకునేందుకు దూకుడుగా ముందుకు సాగుతుంటే.. మరోవైపు కాంగ్రెస్ మాత్రం మిత్రపక్షం తీరుపై విమర్శలకే పరిమితమవుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**మిత్రధర్మం పాటించాల్సిన సమయంలో.. ఆధిపత్య పోరా?**

మిత్రపక్షాలుగా కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన సమయంలో.. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం ప్రజలకు ఎలాంటి సంకేతాలు ఇస్తుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మిత్రధర్మం పాటించాలా? లేక స్థానిక రాజకీయ ఆధిపత్యం కోసం ఎవరి దారి వారిదేనా? అనే ప్రశ్న ప్రస్తుతం కొత్తగూడెం రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. సీపీఐ దూకుడు ఇలాగే కొనసాగుతుందా? కాంగ్రెస్ మళ్లీ పూర్తిస్థాయిలో పుంజుకుని క్షేత్రస్థాయిలో తన బలాన్ని చాటుకుంటుందా? లేక మిత్రపక్షాల మధ్య దూరం మరింత పెరుగుతుందా? అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

**వర్గపోరుకు స్వస్తి.. ప్రజా సమస్యలే అజెండాగా మారాలి!**

మొత్తంగా చూస్తే.. కొత్తగూడెం రాజకీయాల్లో సీపీఐ జోష్ కనిపిస్తుండగా.. కాంగ్రెస్ మాత్రం నిశ్శబ్దంగా ఉండటం ప్రస్తుతం రాజకీయ చర్చకు దారితీస్తోంది.

బలమైన నాయకత్వం, కార్యకర్తలను సమన్వయం చేసే వ్యవస్థ, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం ఉంటేనే పార్టీలు క్షేత్రస్థాయిలో బలోపేతం అవుతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా వ్యక్తిగత, వర్గపోరులను పక్కనపెట్టి.. మిత్రపక్షాలైన కాంగ్రెస్, సీపీఐ కలిసి కొత్తగూడెంలో నెలకొన్న ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. అసలు మిత్రపక్షాల మధ్య మంటలు చల్లారుతాయా? లేక కొత్తగూడెం రాజకీయాల్లో ఈ విభేదాలు మరింత ముదురుతాయా? అన్నది వేచి చూడాల్సిందే!

## పర్చగాని లక్ష్మణ్ గౌడ్‌కు ఘన సన్మానం

### - గౌడ సమాజ ఐక్యతకు గోపా సంఘం శ్రీకారం



**చింతకాని ఆగస్టు 9 విజన్ ఆంధ్ర.** గౌడ సమాజ అభ్యున్నతి సంక్షేమం ఐక్యతే లక్ష్యంగా గోపా గౌడ సంఘం ఆధ్వర్యంలో అభినందన సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నాగులవంచ సొసైటీ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న పర్చగాని లక్ష్మణ్ గౌడ్‌ను నాయకులు ఘనంగా సన్మానించారు. పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా భావిస్తూ సమాజ సేవకు అంకితభావంతో పనిచేస్తున్న ఆయన సేవా దృక్పథాన్ని కొనియాడారు. గౌడ సమాజ సమస్యల పరిష్కారానికి సంఘాలన్నీ భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. సమాజ సంక్షేమం కోసం ఐక్య కార్యాచరణతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్ర జిల్లా మండల స్థాయి గౌడ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు ప్రముఖులను సత్కరించారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీరాములు బోనకల్ మండల కార్మిక శాఖ అధ్యక్షుడు బంధం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల హక్కులకై ఉద్యమించాలి

### - ఆదివాసీ తెగల జేపీసీ చైర్మన్ చుంచు రామకృష్ణ



**ఏన్కూరు, ఆగస్టు 9(విజన్ ఆంధ్ర):** కొమరం భీమ్ ఆశయాలను కొనసాగిస్తూ ఆదివాసి హక్కుల కోసం ఉద్యమించాలని ఆదివాసీ తెగల జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) చైర్మన్ చుంచు రామకృష్ణ పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఏన్కూరులోని కొమరం భీమ్ విగ్రహానికి జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ, డాక్టర్ సాగబోయిన పాపారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జల్ జంగల్ జమీన్ కోసం ఆదివాసీలు చేసిన పోరాటం ఫలితంగా 1992లో ఐక్యరాజ్యసమితి ఆదివాసీలకు గుర్తింపు ఇచ్చిందని, అందుకే ప్రతి ఏడాది ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ ప్రజలకు చెందాల్సిన హక్కులపై పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. వలస వచ్చిన లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించి నిజమైన వారిని ఎస్టీ జాబితాలో ఉంచాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కుల కోసం పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, వివిధగ్రామ పంచాయతీల సర్పంచులు ధనసరి నవీన్, బండ్ల స్వాతి, ముక్తి లక్ష్మి, జారే సాంబయ్య, ఆదివాసీ నాయకులు ముక్తి లక్ష్మీనారాయణ, వాసం శ్రీకాంత్, మల్కం వినోద్ కుమార్, వర్స నాగరాజు, కుంజా నరసింహారావు, పూణెం భద్రయ్య, వేలాద్రి, బొర్రా లక్ష్మీదేవి, మడిగ నరేష్, ఆదివాసి మహిళలు పాల్గొన్నారు.

# చర్లలో అంగరంగ వైభవంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

## - కొమరం భీమ్ విగ్రహం ఆవిష్కరించిన పోదెం వీరయ్య

## - అలరించిన గిరిజన సాంప్రదాయ నృత్యాలు



సిఐ రాజు వర్మ, ఎస్ఐ నర్సిరెడ్డిలు



ఆవిష్కరించిన కొమరం భీమ్ విగ్రహం



అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య



మూల ఆదివాసి సంక్షేమ సంఘం నాయకులు

**చర్ల, ఆగస్టు 9 (విజన్ ఆంధ్ర):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, గిరిజన ఆదివాసి అస్తిత్వాన్ని చాటిచెప్పేలా నిర్వహించిన ఈ వేడుకలు స్థానికంగా విశేషంగా ఆకట్టుకున్నాయి, మండలంలోని వివిధ పల్లెలు, మారుమూల అటవీ ప్రాంతాల నుండి సుమారు రెండు వేల మందికి పైగా మూల ఆదివాసులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. చరిత్రను అడవులను సంస్కృతిని గుండెల్లో దాచుకున్న ఆదివాసీల గుండెల్లో ఉత్సాహం ఉప్పొంగిన రోజు అది ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు ,సరిగ్గా అదే స్ఫూర్తితో చర్ల మండలంలో జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు స్థానికంగా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి గిరిజన సంస్కృతి ఘనతను చాటాయి. చర్ల మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసీలు ప్రదర్శించిన సంప్రదాయ రీతులు చూపరులను ఎంతగానో కట్టిపడేసాయి, ఆదివాసీల ఆచారాలకు ప్రతీకలైన డోలు వాయిద్యాలు, గుజ్జిల్లు వాయిద్యాల చప్పుళ్లతో ఈ ప్రాంతం మార్మోగింది, వాయిద్యాల తాళానికి తగినట్లుగా గిరిజన యువతీ యువకులు పెద్దలు చేసిన సంప్రదాయ నృత్యాలు ఆ ప్రాంతంలో పండుగ వాతావరణాన్ని తలపించాయి,చర్ల బస్టాండ్ ప్రాంగణం సమీపంలో విగ్రహ దాత ఇర్ప వసంత్ స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసిన అమరవీరుడు కొమరం భీమ్ విగ్రహాన్ని అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య ఘనంగా ఆవిష్కరించారు, అనంతరం ఏర్పాటు చేసిన సభలో పోదెం వీరయ్య మాట్లాడుతూ, ఆదివాసీల సమస్యలను పరిష్కరించే దిశగా అందరూ తమ హక్కులను కాపాడుకుంటూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, చర్ల ప్రాంతంలో కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా జాతిని మేల్కొలిపేలా ప్రతీ ఒక్క గిరిజనుడు నడవాలని ఆకాంక్షించారు, ఆదివాసీల మనుగడను, సంస్కృతిని కాపాడుకునేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు,చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు లు మాట్లాడుతూ, ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం అంతా కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని పేర్కొంటూ అందరికీ ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం బస్టాండ్ ప్రాంతం నుండి ప్రారంభమైన ఈ భారీ ర్యాలీ పోలీస్ స్టేషన్ మీదుగా అంబేడ్కర్ సెంటర్ వరకు సాగింది , తమ సంస్కృతి సంప్రదాయాలు హక్కులను ప్రతిబింబించేలా సాగిన ఈ ప్రదర్శన ర్యాలీలో ఆదివాసీలు పెద్ద సంఖ్యలో కదం తొక్కారు. ఆదివాసి ఐక్య జేఏసీ ఆధ్వర్యంలో ఒక చారిత్రక కార్యక్రమం చోటుచేసుకుంది , కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణతో ఈ వేడుకలు కేవలం ఒక దినోత్సవ వేడుకగానే కాకుండా ఆదివాసీల అస్తిత్వాన్ని వారి గొప్ప సాంస్కృతిక వైవిధ్యాన్ని భావితరాలకు చాటిచెప్పే సముచిత వేదికగా నిలిచాయి, చర్ల గడ్డపై ఆదివాసీలు ప్రదర్శించిన ఐక్యత సంప్రదాయ నృత్యాలు డోలు చప్పుళ్లు ఆ ప్రాంతంలో చిరకాలం ఆదివాసీలకు గుర్తుండిపోయే అద్భుత జ్ఞాపకంగా మిగిలి ఉంటాయి అని సిఐ రాజు వర్మ అన్నారు. ఈ వేడుకలను గిరిజన ఆదివాసి జేఏసి , తుడుం దెబ్బ నాయకులు వాసం ముసలయ్య, వరప్రసాద్, సోయం రాజారావు, సోడి చలపతిరావు, ప్రకాష్, సోయం నాగలక్ష్మి, తదితరులు పాల్గొనగా, మూల ఆదివాసి సంక్షేమ సంఘం నాయకులు మడకం చందు, మడివి భరత్ , కట్టం గంగయ్య, పద్దం జోగయ్య కూడం వుంగయ్య, తదితరులు అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్, బండారు రామకృష్ణ. పున్నం రామకృష్ణ, తాటి రామకృష్ణ, మడకం పద్మ, శ్రీకాంత్ ,పెద్దిరెడ్డి, గిరిజన ఉపాధ్యాయులు బెండబోయిన సత్యనారాయణ, బెండబోయిన మురళి , చిడెం హిమగిరి బాబు, రామారావు, మహిళా ఉపాధ్యాయురాళ్ళు , గిరిజన సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



గిరిజన సాంప్రదాయ నృత్యంలో గుజ్జేళ్ళు

# ఇరవై ఏళ్ల బంధానికి మళ్లీ పునర్జీవం

## - గురువుల చెంతకు చేరిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ పలకరింపులు

## - జ్ఞాపకాల బాటలో స్నేహపు అడుగులు

## - పాఠశాల ప్రాంగణంలో సందడి చేసిన పూర్వ విద్యార్థులు



**చింతకాని ఆగష్టు 9 విజన్ ఆంధ్ర.** ఒకప్పుడు అదే తరగతి గదిలో కలిసి చదువుకున్న వారు నేడు జీవితంలో ఒక్కో దారిలో పయనిస్తున్నా స్నేహబంధం మాత్రం చెక్కుచెదరలేదు. రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ పాఠశాల ప్రాంగణంలో కలుసుకోవడంతో పాత జ్ఞాపకాలు ఒక్కసారిగా కళ్లముందు కదిలాయి. 2006 ఎస్ఎస్సీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు. చిన్ననాటి స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ అప్పటి సరదా సంఘటనలు తరగతి గది జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించి శాలువాలు పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. గురువుల ఆశీర్వాదాలు తీసుకుంటూ వారి పట్ల తమకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కడ స్థిరపడినా తమను గుర్తు చేసుకోవడం గురువులకు లభించే గొప్ప గౌరవమని అన్నారు. పూర్వ విద్యార్థులు తమ జీవిత అనుభవాలను పంచుకోవడంతో పాటు పాఠశాలతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. దీంతో పాఠశాల ప్రాంగణం పాత స్నేహితుల కలయికతో సందడిగా మారింది...

# ఆదర్శ కమ్యూనిస్టుకు కన్నీటి నివాళి

## - నరసింహ సేవలు చిరస్మరణీయం సీపీఐ నేతలు..!

## - ఎర్రజెండా బాటలో నరసింహ పయనం

## - పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి



**చింతకాని ఆగష్టు 9 విజన్ ఆంధ్ర.** సీపీఐ సీనియర్ నాయకుడు నాగిలిగొండకు చెందిన కనగంటి నరసింహ 80 అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు నాగిలిగొండకు చేరుకుని నరసింహ మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనరసింహ జీవితాం తం ఎర్రజెండాను మోస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని కొనియాడారు.నరసింహ కుటుంబానికి సీపీఐ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్ సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏపూరి రవీంద్రబాబు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు గ్రామ సర్పంచ్ ఏపూరి పద్మ ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు షేక్ హుస్సేన్ మాజీ ఎంపీటీసీ పదిమల వెంకటనర్సయ్య శాఖ కార్యదర్శి చాట్ల రమేష్ నాయకులు షేక్ చిన్నజాన్ ఏపూరి నరసయ్య శేఖర్ పంది తిరపయ్య సలీందర్ బాబు ముఖర్జీ నాగేశ్వరరావు భాస్కర్ శ్రీను రామారావు ఫకీర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.